# సీసీ రోడ్డు పనులు ప్రారంభం



కుంటాల : సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ అప్క గజ్జారాం, నాయకులు

కుంటాల, ఫిబ్రవరి, 22 : సూర్యపూర్ గ్రామంలో ఉపాధి హామీ నిధులు రూ.3లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణానికి గురువారం ఎంపీపీ అప్క గజ్జారాం భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. గ్రామంలో మరో వార్డులో రూ.3.50లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సువిత మోహన్, ఇన్‌చార్జి ఎంపీడీవో రహీం, గణేశ్, మహేశ్, రాజన్న, భోజన్న, గజ్జారాం, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు పాల్గొన్నారు.

భైంసాటౌన్, ఫిబ్రవరి 22 : మాంజ్రి గ్రామంలో గురువారం సీసీ రోడ్డు నిర్మాణానికి నాయకులు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ ద్వారా రూ. 4 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కిశోర్ పటేల్, పోతన్న, దిగంబర్, నాగేందర్, లక్ష్మణ్, సకారాం పటేల్ పాల్గొన్నారు.

### గ్రామాలను అభివృద్ధి చేస్తాం

దస్తురాబాద్, ఫిబ్రవరి 22 : గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు దుర్గం మల్లేశ్ అన్నారు. ఎర్రగుంట గ్రామంలో గురువారం ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి సీసీ రోడ్డు నిర్మాణానికి ఆయన భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ భూక్యా రాజు నాయక్, మండల యూత్ అధ్యక్షుడు గుండా నరేశ్, నాయకులు పాల్గొన్నారు.



భైంసాటౌన్: సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న నాయకులు

# బీటీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



కొనసాగుతున్న రోడ్డు నిర్మాణ పనులు

దస్తురాబాద్,ఫిబ్రవరి 22 : దేవునిగూడెం నుంచి రాంపూర్ మీదుగా మండల కేంద్రంలోని కొత్త గూడెం కాలనీ వరకు కేసీఆర్ ప్రభుత్వం ఐటీడీఏ ద్వారా రూ.4 కోట్లతో 4.50కిలోమీటర్లు బీటీ రోడ్డును మంజూరు చేసింది. సదరు కాంట్రాక్టర్ బీటీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. కొన్ని చోట్ల కల్వర్టులను నిర్మించగా, మరికొన్ని నిర్మించాల్సి ఉంది. మట్టి రోడ్డును చదును చేసి కంకర చీప్స్‌ను వేశారు. బీటీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం కావడంతో ఆ గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఇసుక, మొరం తవ్వకాలు నిర్వహిస్తే చర్యలు



మాట్లాడుతున్న తహసీల్దార్ శివరాజ్, ఎంపీడీవో సునీత

ఖానాపూర్ రూరల్, ఫిబ్రవరి 22 : ఖానాపూర్‌తో పాటు మండలంలో ఇసుక, మొరం తవ్వకాలు నిర్వహిస్తే చర్యలు తప్పవని తహసీల్దార్, శివరాజ్, ఎంపీడీవో సునీత పేర్కొన్నారు. మండల కేంద్రంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో ఇసుక, మొరం తవ్వకాలు నిర్వహిస్తే ప్రభుత్వ పరంగా అనుమతి తీసుకోవాలన్నారు. మొరం, ఇసుక తరలిస్తే సంబంధిత వ్యక్తులు ట్రాక్టర్ ట్రిప్‌కు రూ. 800 లతో తహసీల్దార్ కార్యాలయంలో కట్టి అనుమతి తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీవో చంద్రశేఖర్, కార్యదర్శులు పాల్గొన్నారు.

# మున్సిపల్ అభివృద్ధికి సహకరిస్తా

- ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్
- రూ.56.22 కోట్లతో బడ్జెట్‌కు పాలకవర్గం ఆమోదం





భైంసా : మాట్లాడుతున్న ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్

భైంసా, ఫిబ్రవరి, 22 : మున్సిపల్ అభివృద్ధికి సహకరిస్తానని ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ సబియా బేగం అధ్యక్షతన గురువారం 2024–25 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ ఆమోదానికి కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అదనపు కలెక్టర్ ఫైజాన్ హైమదీ‌తో పాటు ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. మిషన్ భగీరథ పైపులైన్ లికేజీ కారణంగా పట్టణ ప్రజలకు పూర్తిస్థాయిలో నీరు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రానున్న వేసవి దృష్టిలో పెట్టుకొని బోరుబావి మోటర్లను బాగు చేయించి తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని అధికారులకు సూచించారు. వెంటనే స్పందించిన అదనపు కలెక్టర్ త్వరగా పనులు పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు.

### రూ. 56.22 కోట్లతో బడ్జెట్ ఆమోదం –కమిషనర్ వెంకటేశ్వర్లు

2024– 25 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ అంచనా ప్రతులను కౌన్సిల్ సమావేశంలో ప్రవేశపెట్టారు. 2024–25 ఆర్థిక సంవత్సరానికి గాను మొత్తం రూ. 56.22 కోట్లతో ప్రవేశపెట్టగా సాధారణ నిధుల ఆదాయం అంచనా రూ. 7.15 కోట్లు, గ్రాండ్స్, రుణం ద్వారా ఆదాయం అంచనా రూ. 49 కోట్లు, మున్సిపల్ ఆదాయం నుంచి జీతాలు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు, పారిశుధ్యం నిర్వహణ, కరెంట్, బిల్లులు, రుణ వాయిదాల చెల్లింపు 10 శాతం హరితహారం పనులకు కేటాయించినట్లు పేర్కొన్నారు. మిగిలిన నిధుల నుంచి 1/3 వంతు నిధులను అభివృద్ధి చెందని బలహీన వర్గాలు, మైనార్టీలు నివసించే ప్రాంతాలు, మురుగువాడల ప్రాంతాల్లో మౌళిక వసతుల కల్పనకు కేటాయించినట్లు తెలిపారు. ఇంకా పార్కులు, వైకుంఠధామాల అభివృద్ధి, ప్రజా మరుగుదొడ్లు, తదితర నిర్వహణకు కేటాయింపులు చేసినట్లు పేర్కొన్నారు. అనంతరం పలువురు కౌన్సిలర్లు తమ వార్డుల్లోని సమస్యలు పరిష్కరించాలని కోరారు. 4, 6 వార్డుల పరిధిలో వైకుంఠ ధామం అభివృద్ధి కోసం గతంలో పట్టణ ప్రగతిలో భాగంగా రూ. 50 లక్షలతో ప్రతిపాదించగా మంజూరు కాలేదని కౌన్సిలర్ చందులాల్ అన్నారు. ఆ నిధులు మంజూరు చేసి వైకుంఠధామం అభివృద్ధి చేయాలని సూచించారు. నిర్మల్ చౌరస్తాలో శివాజీ విగ్రహ ఏర్పాటుపై కౌన్సిలర్ కపిల్ సిందే కోరగా సానుకూలంగా స్పందించారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జాబీర్ అహ్మద్, కమిషనర్ వెంకటేశ్వర్లు , కౌన్సిలర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### ఆలయ అభివృద్ధికి కృషి

కుంటాల, ఫిబ్రవరి 22 : మండల కేంద్రంలోని గజ్జలమ్మ ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. గురువారం ఆయన ఆలయ నాల్గవ వార్షికోత్సవ వేడుకలకు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ప్రముఖ కవి ముజిగే రవి రచించిన పెద్దలమ్మ ఆడియోను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యేకు ఆలయ సమితి సభ్యులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ అప్క గజ్జారాం, ఎంపీటీసీ సుధాకర్, కో ఆప్షన్ సభ్యుడు గౌస్, నాయకులు జీవీ రమణారావు, పసుల నవీన్, గజేందర్, పిప్పెర వెంగళ్‌రావు, దిగంబర్, గాయని నర్మాద, ప్యాదరి మహేందర్, గంగాధర్, గోవర్ధన్, ఆలయ సమితి సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### జాతరలు సత్సంబంధాలను మెరుగు పరుస్తాయి

కుభీర్, ఫిబ్రవరి 22 : సత్సంబంధాలు మెరుగుపడేందుకు ఆయా గ్రామాల ప్రజలకు జాతరలు ఎంతగానో దోహదపడతాయని ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. రంజని గ్రామంలో కొనసాగుతున్న జగదాంబదేవీ జాతరలో భాగంగా ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అంతర్రాష్ట్రీయ కుస్తీ పోటీలను తిలకించారు. విజేతగా నిలిచిన మల్ల యోధుడిని సత్కరించి నగదు బహుమతి అందజేశారు. కార్యక్రమంలో సాంఫ్లి రమేశ్, ఏశాల దత్తాత్రి, శేఖర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అబుల్ కలాం ఆజాద్‌కు నివాళి



నివాళులర్పిస్తున్న చైర్మన్, నాయకులు

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 22 ః నిర్మల్ పట్టణంలో గురువారం మౌలానా అబుల్ కలాం ఆజాద్ 66వ వర్ధంతి నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ హాజరై ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతరత్న ఆజాద్ సేవలు మరువలేనివని, ప్రతి ఒక్కరూ ఆయన చూపిన మార్గంలో నడవాలని కోరారు. కార్యక్రమంలో ఎంఐఎం జిల్లా అధ్యక్షుడు అజీం బిన్ యాహియా, కౌన్సిలర్లు ఇమ్రాన్ ఉల్లా, నరహరి, అడ్ప పోశెట్టి, శేఖ్ సలీం, కలాం గుణం సొసైటీ అధ్యక్షుడు మహ్మద్ ఉస్మాన్, నాయకులు పాల్గొన్నారు.

### అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు

దస్తురాబాద్,ఫిబ్రవరి 22 : గోదావరి నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని మైనింగ్ ఏడీ క్రాంతి కుమార్ అన్నారు. మండలంలోని గోదావరి తీర ప్రాంతం అయిన రాంపూర్ వద్ద గోదావరి కడెం ప్రాజెక్ట్ జంక్షన్, గోదావరి తీర ప్రాంతాలను బుధవారం ఆయన సందర్శించారు. గోదావరిలో ఉన్న ఇసుక ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమంగా ఇసుక తరలిస్తే అట్టి వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ అనుమతులు పొందిన తర్వాతనే ఇసుకను తరలించాలని అన్నారు. ఆయన వెంట తహసీల్దార్ సర్ఫరాజ్ నవాజ్, ఆర్ఐ గంగన్న ఉన్నారు.



గోదావరి, కడెం జంక్షన్‌ను పరిశీలిస్తున్న మైనింగ్ ఏడీ క్రాంతి కుమార్

# లెప్రా సొసైటీ సేవలు మహోన్నతం



కేకు కట్ చేస్తున్న డీఎంహెచ్‌వో ధన్‌రాజ్, అధికారులు

నిర్మల్ చైన్‌గేట్, ఫిబ్రవరి 22: లెప్రా సొసైటీ సేవలు మహోన్నతమైనవని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి ధన్‌రాజ్ అన్నారు. నిర్మల్ బోధనాసుపత్రిలో గురువారం లెప్రా సొసైటీ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేసి మాట్లాడారు. కుష్ఠు, క్షయ, హెచ్ఐవీ వ్యాధుల నివారణకు లెప్రా సొసైటీ విశేషంగా కృషి చేస్తున్నదన్నారు. 35 ఏండ్లుగా తెలంగాణతోపాటు ఇతర రాష్ట్రాల్లో కూడా సేవలు అందిస్తుందన్నారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ సునీల్ కుమార్, పీవో రవీందర్‌రెడ్డి, వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, కిషన్‌రావు పాల్గొన్నారు.

### సమ్మక్క-సారలమ్మ జాతర

ముథోల్, ఫిబ్రవరి, 22: ఎడ్‌బిడ్‌తండాలో సమ్మక్క– సాలరమ్మ జాతర కొనసాగుతుంది. గురువారం సమ్మక్క దేవతను గద్దెపై ప్రతిష్ఠించారు. అనంతరం భక్తులు పొర్లు దండాలు పెట్టి మొక్కులు చెల్లించుకున్నారు. మరికొందరు బంగారం (బెల్లం) సమర్పించుకున్నారు.



పొర్లు దండాలు పెట్టి మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

**PUBLIC NOTICE**

All the general public here by informed that **Sri.Anga Gangadhar S/o. Linganna, Occ:Business, R/o. H.No.6-50, Pembi Vill, R/M Pembi, Dist. Nirmal** intended to deposit his title deeds of the over the property of the H.No.2-24A15 (Malige), Admeasuring 401 Sq.feet = 44.59 Sq.yards = 37.28 sq.meters, in which RCC Ground floor plinth area 211.37 sq.feet situated at Pembi village & Mandal, Dist.Nirmal, Telangana State which is bounded by East: site of Madasu nagaraju, West: R&B road from Sathanpally to Pembi, North:H.No.4-24A14 (Malige), South: H.No.4-24A16 (Malige) At present **Sri. Anga Gangadhar S/o. Linganna** is intended to create **EQUITABLE MORTGAGE** in favour of M/s.Shriram Finance Ltd., Branch:Nirmal for the purpose of Small & Medium Enterprises loan.

As such if any person or persons have any interest or any other right or title over the said property can furnish their objections if any, for the said creation of mortgage, and if they have any claims with regard to title and have any documents related to the said property also can file and furnish the same at my office within a week days time from the publication of this notice. If any objections pertains to the said property raised after the said stipulated time, shall not be entertained and considered.

Hence this notice.

**Sd/- J.KRISHNA MOHAN RAO,** Advocate
Shastrinagar, South Nirmal, Dist. Nirmal
Cell: 9959298938

**PUBLIC NOTICE**

All the general public here by informed that **Smt.Balgam Laxmi W/o. Srinivas, Occ:household, R/o. H.No.4-29/2, Maskapur Village, R/M Khanapur, Dist. Nirmal** intended to deposit his title deeds of the over the property of the H.No.22-28, Admeasuring 40'x50' = 2000 Sq.feet = 222.22 sq.yards=185.8 Sq.meters in which RCC plinth area 860 sq.feet situated at Shanthinagar Colony Khanapur, under limits of Municipality Khanapur, Dist. Nirmal, Telangana State which is bounded by East: 22'wide road, West: open place of Sarla Narsaiah,North: 20'wide road, South: open place of others. At present **Smt.Balgam Laxmi W/o.Srinivas** is intended to create **EQUITABLE MORTGAGE** in favour of M/s.Shriram Finance Ltd., Branch: Nirmal for the purpose of Small & Medium Enterprises loan.

As such if any person or persons have any interest or any other right or title over the said property can furnish their objections if any, for the said creation of mortgage, and if they have any claims with regard to title and have any documents related to the said property also can file and furnish the same at my office within a week days time from the publication of this notice. If any objections pertains to the said property raised after the said stipulated time, shall not be entertained and considered.

Hence this notice.

**Sd/- J.KRISHNA MOHAN RAO,** Advocate
Shastrinagar, South Nirmal, Dist. Nirmal
Cell: 9959298938

# గజ్జలమ్మ రథయాత్ర

కుంటాల, ఫిబ్రవరి 22 : మండల కేంద్రంలోని గజ్జలమ్మ ఆలయ వార్షికోత్సవ వేడుకలు గురువారం రెండో రోజు నిర్వహించారు. నిత్యనిధి, యజ్ఞ కార్యక్రమం, గజ్జలమ్మ కల్యాణం, హారతి, ప్రధాన వీధుల గుండా రథయాత్ర నిర్వహించారు. భైంసాకు చెందిన కోర్వ శ్రీనివాస్ అమ్మవారికి రెండు గ్రాముల బంగారు పుస్తెలు, 10 గ్రాముల వెండి మట్టెలు విరాళంగా ఇచ్చారని ఆలయ సమితి సభ్యులు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు భద్రత చర్యలు చేపట్టారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు.



గజ్జలమ్మ రథయాత్రలో పాల్గొన్న భక్తులు

### బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం

సారంగాపూర్, ఫిబ్రవరి 22 : హనుమాన్ తండాలో ప్రమాదవశాత్తు రెండు ఇల్లు దగ్ధమయ్యాయి. వివరాలు ఇలా.. గ్రామంలోని రాథోడ్ కుభీర్‌దాస్, రాథోడ్ కరందాస్ అన్నదమ్ముల ఇండ్లు పక్కపక్కనే ఉండడంతో బుధవారం రాత్రి షార్ట్‌సర్క్యూట్‌తో కాలిపోయి బూడిదయ్యాయి. ఇండ్లలో ఉన్న నిత్యావసర సరుకులు కాలిపోయాయి. దాదాపు రూ. 5లక్షల వరకు ఆస్తినష్టం సంభవించిందని బాధితులు తెలిపారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు. మాజీ సర్పంచ్ పవార్ రాజేశ్ బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయంగా రూ. 5వేలు, 50కేజీల బియ్యం, దుస్తులు అందించి ఉదారత చాటుకున్నారు.

### చిన్నారుల మనో వికాసంలో తల్లిదండ్రులే కీలకం

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 22 :విద్యార్థుల మనో వికాసంలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని డీఈవో డాక్టర్ రవీందర్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని జేవీఎన్ఆర్ విద్యానికేతన్‌తో క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఆయన హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థుల్లో ఉన్న అభిరుచులను, అంతర్గత నైపుణ్యాలకు అనుగుణంగా వారిని ముందుకు నడపాలని అన్నారు. అనంతరం వివిధ పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ శ్యాంసుందర్, సెక్రటరీ వనం సురేందర్, కోశాధికారి మంజిత్ రెడ్డి, ప్రిన్సిపాల్ మణి కుమారి పాల్గొన్నారు.


# మోదీ ప్రభుత్వమే బాధ్యత వహించాలి



మాట్లాడుతున్న అఖిల భారత రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజు

భైంసా, ఫిబ్రవరి, 22 : శుభకరన్ సింగ్ అనే యువ రైతు మరణానికి మోదీ ప్రభుత్వమే బాధ్యత వహించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జే రాజు డిమాండ్ చేశారు. గురువారం భైంసాలో జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేసి రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర ఇస్తానని చెప్పి నేటికి అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. అంతేగాకుండా ప్రజాస్వామ్యబద్ధంగా పోరాడుతుంటే రైతు ఉద్యమంపై దాడులకు పూనుకుంటుందని, రబ్బర్లు బుల్లెట్లు విచ్చలవిడిగా ప్రయోగించడంతో శుభకరణ్ అనే యువరైతు చనిపోయాడన్నారు. ఈ నిరసనలో ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి హరిత, నాయకులు ముత్తన్న, గంగాధర్, సాయినాథ్, నిమ్మ రాజన్న ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### సమయపాలన పాటించాలి



వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో ఇద్రిస్‌ఘోరి

కుభీర్, ఫిబ్రవరి 22: ప్రభుత్వ దవాఖానల్లో పని చేసే సిబ్బంది సమయపాలన పాటించి రోగులకు ఉత్తమ సేవలందించాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో ఇద్రిస్‌ఘోరి సూచించారు. గురువారం కుభీర్‌లోని పీహెచ్‌సీని ఆయన తనిఖీ చేశారు. సిబ్బంది పని తీరు రికార్డులను పరిశీలించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, నార్మల్ డెలివరీలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. వైద్యురాలు వసుంధర, ఫార్మాసిస్ట్ ఆనంద్, స్టాఫ్‌నర్సు సీమ, ఎల్టీ రాధిక, సిబ్బంది ఉన్నారు.

### ఎన్ఆర్ఐలకు సన్మానం

సోన్, ఫిబ్రవరి 22 : కడ్తాల్ గ్రామంలో గల శ్రీ వీరాంజనేయ స్వామి విగ్రహ ఏర్పాటుకు దుబాయికి చెందిన ఎన్ఆర్ఐలు రూ.9 లక్షల విరాళం అందించారు. వీరిని గురువారం ఆలయ ఆవరణలో బీఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి సత్యనారాయణగౌడ్ శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ఫణిందర్ రావు, మాజీ ఎంపీటీసీ రాజనర్సయ్యా, మంజులాపూర్ పీఏసీఎస్ ఉపాధ్యక్షుడు గంగాదాస్, వీడీసీ చైర్మన్ సర్వేశ్, నాయకులు పాల్గొన్నారు.



సత్యనారాయణగౌడ్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న ఎన్ఆర్ఐలు

### విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

సోన్, ఫిబ్రవరి 22 : న్యూవెల్మల్–బొప్పారం ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. 6–9వ తరగతి విద్యార్థులు భాషా గొప్పతనాన్ని వివరించారు. గెలుపొందిన శృతి(7వ), సమంత, మాధురి, గీతిక విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందించారు. కార్యక్రమంలో హెచ్ఎం విద్యాసాగర్, ఉపాధ్యాయులు లక్ష్మణ్, పోతన్న, శ్రీనివాస్‌రెడ్డి, ఉషారాణి, సాయరెడ్డి, రమేశ్, గంగాధర్, సంపూర్ణ పాల్గొన్నారు.

### ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మామడ, ఫిబ్రవరి 22 : ఉపాధి హామీ పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో సుశీల్‌రెడ్డి అన్నారు. గురువారం కొరిటికల్ గ్రామంలో చేపడుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీలు అధిక సంఖ్యలో పనులకు హాజరయ్యే విధంగా చూడాలని, ప్రతి కూలీకి వంద రోజుల పని కల్పించాలని పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సురేశ్, ఫీల్డ్ అసిస్టెంట్ రాజలింగం పాల్గొన్నారు.

### ఓటరు జాబితాను పకడ్బందీగా చేపట్టాలి

లక్ష్మణచాంద, ఫిబ్రవరి 22 : ఓటరు జాబితాను పకడ్బందీగా చేపట్టాలని తహసీల్దార్ జానకి పేర్కొన్నారు. గురువారం తహసీల్ కార్యాలయంలో బీఎల్‌వోలతో ఓటరు జాబితాపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటరు జాబితాలో తప్పులు దొర్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మరణించిన వారి పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించాలని పేర్కొన్నారు. సమావేశంలో నాయబ్ తహసీల్దార్ అజీజ్‌ఖాన్, ఆర్ఐలు దేవిక, నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

### జోరుగా సీసీ రోడ్డు పనులు

దిలావర్‌పూర్, ఫిబ్రవరి 22 : సిర్గాపూర్, కాల్వతండా, న్యూలోలం, దిలావర్‌పూర్ గ్రామాల్లో సీసీ రోడ్ల పనులు వేగంగా కొనసాగుతున్నాయి. మార్చి చివరి నాటికి పూర్తి చేయాలనే లక్ష్యంతో పనులు చేపడుతున్నారు. దిలావర్‌పూర్ గ్రామంలో రూ.50 లక్షలతో సీసీ రోడ్లు, న్యూలోలంలో రూ.10 లక్షలతో డ్రైనేజీ, సీసీ పనులు, కాల్వతండా రూ. 5 లక్షలతో డ్రైనేజీ పనులు చకచకా సాగుతున్నాయి.

### దరఖాస్తు తేదీ పొడిగింపు

కుంటాల, ఫిబ్రవరి 22 : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో 2023–24 విద్యా సంవత్సరానికిగాను 6వ తరగతి ప్రవేశం, 7 నుంచి 10వ తరగతి వరకు గల ఖాళీ సీట్ల భర్తీ కోసం దరఖాస్తు తేదీని మార్చి 2వ తేదీ వరకు ప్రభుత్వం పొడిగించినట్లు ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. పరిసర ప్రాంతంలోని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### నేటి నుంచి మల్లన్న జాతర ప్రారంభం

ముథోల్, ఫిబ్రవరి 22 : ఎడ్‌బిడ్ గ్రామంలో నేటి నుంచి మల్లన్న జాతర ప్రారంభం కానుంది. ప్రతి సంవత్సరం మాదిరి ముథోల్‌తో పాటు తదితర గ్రామాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి మల్లన్న దేవుడిని దర్శించుకుంటారు. శుక్రవారం రాత్రి మల్లన్న దేవుని కల్యాణ మహోత్సవం, 24న చల్లనంబళ్లు, 25న దేవుని పల్లకీ, 26న కుస్తీల పోటీలు, రాత్రి అగ్నిగుండ ప్రవేశం, 27న ఆడపడుచుల జాతర, అంబలి కుండ ఇంటికి తేవడం వంటి కార్యక్రమాలు జరుగుతాయని, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు.

### నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

నిర్మల్ టౌన్, ఫిబ్రవరి 22: నిర్మల్‌లోని పెన్షనర్ల భవనంలో పెన్షనర్ల ఉద్యోగులకు శుక్రవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు ఎంసీ లింగన్న ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ గ్లోబల్ దవాఖాన సౌజన్యంతో ఏర్పాటు చేసిన శిబిరాన్ని పెన్షనర్లు, విశ్రాంత ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

కుంటాల, ఫిబ్రవరి 22 : పెంచికల్‌పాడ్ గ్రామంలో గురువారం మండల స్థాయి క్రికెట్ పోటీలను నాయకులు ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అరుణ రమణా రావు, ఎస్ఐ హన్మండ్లు, నాయకులు దిగంబర్ పటేల్, చంద్రకాంత్, క్రీడాకారులు పాల్గొన్నారు.

### బాలికను వేధించిన కేసులో జైలు శిక్ష

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 22:బాలికను వేధించిన కేసులో యువకుడికి ఏడాది పాటు కఠిన కారాగార శిక్ష విధిస్తూ తీర్పును వెల్లడించినట్లు లైజన్ అధికారి సక్రియా నాయక్ తెలిపారు. వివరాలకు..నిర్మల్‌లోని శాంతినగర్ కాలనీకి చెందిన కొండల్‌వాడ్ బాబా షాదుల్లా అలియాస్ అభి పట్టణానికి చెందిన తొమ్మిదో తరగతి చదువుకుంటున్న బాలిక పాఠశాలకు వెళ్లి వచ్చే క్రమంలో ప్రేమిస్తున్నాను...పెండ్లి చేసుకుంటాను. నువ్వు నిరాకరిస్తే చంపుతాను అని బెదిరించేవాడు. ఈ క్రమంలో ఈ విషయాన్ని తండ్రికి వివరించింది. దీంతో తండ్రి కుమార్తెను స్కూటీపై పాఠశాలకు తీసుకెళ్తున్నాడు. 15 ఆగస్టు 2018న ఎంఎస్ ఫంక్షన్ హాల్ వద్ద అడ్డుకొని తండ్రిని సైతం చంపుతానని బెదిరించాడు. బాధితుడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. పోలీసుల విచారణలో భాగంగా గురువారం నిందితుడిని కోర్టులో ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్లు రమణారావు 11 మంది సాక్షులతో నేరం రుజువు కావడంతో జిల్లా ప్రత్యేక ఫోక్సో కోర్టు ప్రధాన న్యాయమూర్తి కర్ణకుమార్ నిందితుడికి ఏడాది కఠిన కారాగార శిక్ష, రూ.వెయ్యి జరిమానా విధిస్తూ తీర్పును వెల్లడించారు.

### డ్యాంగాపూర్‌లో ఉచిత వైద్య శిబిరం

సోన్, ఫిబ్రవరి 22: నిర్మల్ మండలం డ్యాంగాపూర్ గ్రామంలో సోన్ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. రోగులకు వైద్య పరీక్షలు చేశారు. అనారోగ్యంతో ఉంటే వెంటనే వైద్య సిబ్బందిని సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఈవో దాజీబా, ఆరోగ్య సహాయకులు రాజేశ్వర్, కౌసల్య, ఆశ కార్యకర్తలు లక్ష్మి, లావణ్య, సిబ్బంది పాల్గొన్నారు.

### విద్యుత్ ఏఈ బదిలీ

భైంసా, ఫిబ్రవరి 22: భైంసా మండల ఏఈ రాంబాబు బదిలీ అయ్యారు. రైతులు మంగళవారం భైంసాలో ఆందోళన చేపట్టగా విధుల్లో నిర్లక్ష్యం వహించడంతో ఉన్నతాధికారులు విచారణ చేపట్టగా బదిలీ ఉత్తర్వులు జారీ చేస్తూ ఆయనకు ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగానికి పంపారు.

### నేడు ఈజీఎస్ సామాజిక తనిఖీ ప్రజా వేదిక

కుభీర్, ఫిబ్రవరి 22 : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు ఉపాధి హామీ పథకం 14వ విడుత సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించనున్నట్లు ఎంపీపీ తూం లక్ష్మి, ఏపీవో రాథోడ్ హరిలాల్ తెలిపారు. ప్రజావేదికలో ఆడిట్ చేసిన వివరాలు, నిధుల మిస్‌యూజ్ అంశాలను వివరించనున్నారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కూలీలు హాజరుకావాలని కోరారు.